విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాదాపూర్ : ఫీడర్ మరమ్మతుల కారణంగా చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫారా నిలిపివేయన్నట్లు చందానగర్ ఏఈ దీప్తి తెలిపారు. 11 కె.వి.మార్తాండ నగర్ ఫీడర్ పరిధిలోని మార్తాండ నగర్, న్యూ హఫీజ్‌పేట్, హ నీఫ్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11 కె.వి. ఆదిత్య ఇంపీరియల్ హైట్స్ ఫీ డర్ పరిధిలోని ఆదిత్య ఇంపీరియల్ హై ట్స్, వినాయక్ నగర్, ప్రకాశ్ నగర్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదు.

దుండిగల్ : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని మైటాస్, ప్రశాంత్‌హిల్స్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజునాయక్ తెలిపారు. 11 కేవీ వెంకట సాయి ఫీడర్, 11 కేవీ న్యూశ్రీనివాస కా లనీ ఫీడర్, 11 కేవీ ప్రశాంత్‌హిల్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని వర్టిక్స్ లేక్ వ్యూ, శ్రీరామ్ స్కూల్, నిజాంపేట్ విలేజ్, రాఘవేంద్ర ఎంక్లేవ్, వెంకటసాయి కాలనీ, శ్రీనివాస కాలనీ, సర్వేనం.191, ఎన్టీఆర్ నగర్, మధురా నగర్ ఫేజ్ -1, 2,3, శ్రీనివాస కాలనీ, పార్క్ ఏరియా, ప్రశాంతి ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు , 11 కేవీ వజ్ర నిర్మాణ్ ఫీడర్ పరిధిలోని వజ్ర ప్రతిక్ అపార్ట్‌మెంట్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా ఉండదు.

మియాపూర్ : లెవెన్ కె.వి.వెస్టన్ హిల్స్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా అడ్డగుట్ట రోడ్ నం. 1 నుంచి 7 వరకు, వెస్టన్‌హిల్స్, ఆదిత్య నగర్ ప్రాంతాల్లో ఉదయం 11:30 నుంచి 12 గంటల వరకు, 11 కె.వి. పద్మావతి నగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా భాగ్యనగర్ కాలనీ, చిరంజీవి హాస్పిటల్ లైన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 12:30 వరకు, 11 కె.వి. హెచ్ఎంటీ హిల్స్ ఫీడర్ పరిధిలో హెచ్ఎంటీ హిల్స్, అడ్డగుట్ట ప్రాంతాల్లో మధ్యాహ్నం 1 నుంచి 1:30 వరకు,11 కె.వి. పి.జె.ఆర్. నగర్, 11 కె.వి. ఎన్టీఆర్ నగర్,11 కె.వి. జన్మభూమి కాలనీ, ఫీడర్ల పరిధిలో పి. జె.ఆర్. నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, కమలమ్మ నగర్ ,శివాజీ నగర్ ,ఎన్టీఆర్ నగర్, కేటీఆర్ నగర్, జయశంకర్ కాలనీ, పీజేఆర్ నగర్, ఎల్లమ్మబండ , మహావీర్ నగర్, జన్మభూమి కాలనీలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదు.

మాతృభాషను కాపాడుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య పిల్లల మర్రి రాములు

కొండాపూర్, ఫిబ్రవరి 21 : తెలుగు భాషను సాంకేతిక పరిజ్ఞానంతో సమన్వయించుకొంటూ, సమకాలీన సామాజిక అవసరాలకు అనుగుణంగా మార్చుకొన్నంతవరకూ మాతృభాషలు అంతరించవని హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖలో శుక్రవారం ఆయన అధ్యక్షతన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష కోసం తూర్పు పాకిస్థాన్ లో ప్రాణాలర్పించిన ఉద్యమకారుల త్యాగాన్ని వివరించారు. యునెస్కో ప్రతి యేడాది ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించిన నేపథ్యాన్నంతటిని వివరించారు. ప్రపంచంతో అనుసంధానం కావడం కోసం మాతృ భాషలతో పాటు కొన్ని ముఖ్య భాషలను కూడా నేర్చుకొంటూ, దానికి సాంకేతికతను అనుసంధానం చేసుకోవాలని, ఆ విషయంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ కృషి చేయడం అభినందనీయమని, భవిష్యత్తులోనూ కృషిని కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య వారిజా రాణి, ఆచార్య త్రివేణి వంగరి, డా.భూక్యా తిరుపతి, డా.పి.విజయకుమార్, డా.బాశెట్టి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు ఆహ్వానం

ఎమ్మెల్యే వివేకానందని కలిసి ఆహ్వానపత్రం అందజేస్తున్న బౌరంపేట పుర ప్రముఖులు

దుండిగల్, ఫిబ్రవరి 21: మహాశివరాత్రిని పురస్కరించుకొని 26న బౌరంపేటలోని భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. హాజరు కావాలంటూ పుర ప్రముఖులు శుక్రవారం బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మె ల్యే వివేకానందను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, ఆలయ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు శంకరప్ప, కోశాధికారి ప్రశాంత్ రెడ్డి, సభ్యులు రామచంద్రారెడ్డి, పాండురంగ గుప్తా, నామాల సత్యనారాయణ పాల్గొన్నారు.

సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలోని ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానం ఆధ్వర్యంలో 24 నుంచి మూడు రోజులపాటు జరగనున్న వేడుకల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఎమ్మెల్యే వివేకానంద కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యుత్ బకాయిలు చెల్లించండి



అల్లాపూర్‌లో బకాయిలపై స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న నీఈ పాండ్యా, డీఈ శ్యాం కుమార్, ఏడీఈ మాణిక్యం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 21 : విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ ప్రారంభించినట్లు రంగారెడ్డి జోన్ సీఈ పాండ్య తెలిపారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని అల్లాపూర్ సెక్షన్ లో స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించారు. రంగారెడ్డి విద్యుత్ జోన్ పరిధిలో ఆరు నెలలుగా రూ. 38 కోట్లు బకాయిలు ఉన్నాయని.. పెద్ద మొత్తంలో ఉన్న వారిని గుర్తించామని, ఆ ఇండ్లు .. సంస్థలకు కలెక్షన్‌ను తొలగించడం జరుగుతుందన్నారు. అల్లాపూర్ డివిజన్‌లో ఐదు లక్షలకు పైగా బకాయి పడ్డ బిల్లును వసూలు చేసినట్లు తెలిపారు. సైబర్ సిటీ, రాజేంద్రనగర్, సరూర్ నగర్ విద్యుత్ డివిజన్లో పరిధిలో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గచ్చిబౌలి జీఎం శ్యాం కుమార్, కేపీహెచ్‌బీ కాలనీ డీఈ మాణిక్యం, ఆయా సెక్షన్ ఏఈ లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకతాయిలకు అడ్డుకట్ట వేసేందుకు..

కుత్బుల్లాపూర్ : రాత్రి సమయంలో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారం రాత్రి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జీడిమెట్ల, పేట్ బషీరాబాద్, దుండిగల్, జగద్గిరిగుట్ట, సూరారం, బాచుపల్లి పీఎస్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది ప్రధాన వీధుల్లో రహదారుల గుండా ఆకతాయిలు ఉంటే వారిని పరీక్షించి కౌన్సెలింగ్ చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజిబుల్ పోసింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు పోలీసులు ముమ్మరం చేశారు. రాత్రి సమయంలో ఆకతాయిలు రోడ్లపైకి వచ్చి అల్లర్లు చేసే వారిని గుర్తించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి ఒకటి గంటల వరకు బస్తీలో గస్తీ చేపట్టనున్నారు. ఈ క్రమంలో రాత్రి సమయంలో ఆకతాయిలు చేసే అల్లర్లకు, ఇతర కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

బాలానగర్ : డివిజన్‌లో పెండింగ్ పనులను పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం వినాయక నగర్ లో ఆయన కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీసీ రోడ్డు, బీటీ రోడ్డు పనులతో పాటు దాసరి బస్తీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణం, శ్మశాన వాటికల లో మౌలిక వసతులు కల్పన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ నిఖిల్ రెడ్డి, ఇన్‌చార్జి ఆశ అసిస్టెంట్ ఏఈ కవిత, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ కిడ్నాప్

మియాపూర్ ,ఫిబ్రవరి 21 : రోడ్డుపై నిలబడిన మతిస్థిమితం లేని మహిళను బైక్ పై తీసుకెళ్లిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మియాపూర్ బొల్లారం క్రాస్ రోడ్డులో బస్‌స్టాప్ దగ్గర ఓ మహిళ నిలబడి ఉండగా ఇద్దరు వ్యక్తులు స్కూటీ పై వచ్చి బలవంతంగా ఎక్కించుకొని తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ఆటోడ్రైవర్ చూసి అనుమానించి 100కు డయల్ చేసి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాలు పరిశీలించారు. ఇద్దరు స్కూటీపై మహిళను బలవంతంగా తీసుకోవలసిన దృశ్యాలు నమోదయి ఉన్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. మహిళను నిందితులు తీసుకెళ్లి బొల్లారంలో వదిలిపెట్టి పరారయ్యారు బొల్లారంలో రోడ్డుపై మహిళ తిరుగుతూ ఉండడం గమనించి పోలీసులు మహిళను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించారు. ఆ మహిళ మతిస్థిమితం లేదని పోలీసులు గుర్తించారు. మీ పేరు ఏంటి.. ఎక్కడి నుంచి వచ్చావు.. ఎవరు తీసుకెళ్లారని.. అడగగా ఎలాంటి సమాచారం అందించలేదు. మహిళ మానసిక స్థితి గుర్తించిన పోలీసులు కెమెరాలు పరిశీలించి మహిళను ఎక్కడికి తీసుకెళ్లారు.. లైంగికదాడి చేసి వదిలేసి వెళ్లారా.. ! అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆమెను కూకట్‌పల్లికి చెందిన మహిళగా గుర్తించారు. ఆ ఇద్దరు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

సిటీబ్యూరో, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : జెఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్‌గా నియమితులైన ప్రొ. కిషన్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం ఫ్యాకల్టీ బృందం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన సమయంలో విద్యార్థుల హక్కులకై అండగా నిలిచిన కిషన్‌కుమార్‌రెడ్డినే వైస్‌చాన్సలర్‌గా నియమించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ రాజేశ్ కన్నా, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, అశోక్, నరేశ్, కరుణాకర్, పావని, యాదగిరి, రంజిత్, సంపత్, దేవేందర్, శ్రవణ్, సిబ్బంది పాల్గొన్నారు.

‘దోపిడీ ఉంటే.. కమ్యూనిజం ఉంటుంది’

సమావేశంలో మాట్లాడుతున్న కుత్బుల్లాపూర్ మండల సీపీఎం నాయకులు

దుండిగల్, ఫిబ్రవరి 21 : అసమానతలు, దోపిడి ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుందని కుత్బుల్లాపూర్ మండల సీపీఎం నాయకులు కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ఫిబ్రవరి 21, రెడ్‌బుక్ డే సందర్భంగా శుక్రవారం షాపూర్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ మహాసభ రాజకీయ తీర్మానం, ముసాయిదాను నాయకులు పఠనం చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దేవదానం, మల్లారెడ్డి, ఆంజనేయులు, శీను, యాదవ రెడ్డి, తిమ్మప్ప, సునీల్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

దుండిగల్, ఫిబ్రవరి 21: మహిళ అదృశ్యమైన ఘటన దుండిగల్ పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా, కుమ్మర, లక్ష్మీతండాకు చెందిన మల్లేశ్ భార్య సభావత్ జిజాలి నాలుగు రోజుల క్రితం డబుల్ బెడ్ రూం ఇండ్లలో ఉంటున్న తన కూతురు నేనావత్ నీలా ఇంటికి వచ్చింది. 19న తిరుగు ప్రయాణమైంది. జిజాలిని సికింద్రాబాద్ బస్సు ఎక్కించిన నీలా అక్కడి నుంచి సీబీఎస్ (ఇమ్లీబన్) బస్‌స్టాండ్‌కు వెళ్లి అక్కడి నుంచి లక్ష్మీతండాకు వెళ్లాల్సిందిగా సూచించింది. జిజాలి మాత్రం గండి మైసమ్మ చౌరస్తాకు చేరుకోగానే బస్సు దిగిపోయింది. తల్లి స్వగ్రామం వెళ్లకపోవడంతో నీలా ఆరాతీయగా గండి మైసమ్మ చౌరస్తాలో దిగినట్లు తేలింది. ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల ఇండ్లలో ఆరాతీసిన ఫలితం దక్కలేదు. గురు వారం నీలా దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు ఆత్మహత్య

మూసాపేట, ఫిబ్రవరి 21: యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా కొందూరుకు చెందిన ఉపేందర్ పెద్ద కుమారుడు కిరణ్, చిన్న కుమారుడు నితిన్ (26) ఉన్నారు జాబ్ సెర్చింగ్‌కు ఇద్దరు కూకట్‌పల్లి పరిధి దయార్గూడలో స్నేహితుల రూంలో ఉంటున్నారు. వారం క్రితం కిరణ్ ఊరెళ్లాడు. శుక్రవారం రూంలో ఎవరూ లేని సమయంలో నితిన్ ఫ్యాన్‌కు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఫోన్‌చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో రూమ్ మెంట్ సాయికుమార్‌కు విషయం తెలియజేయడంతో సాయికుమార్ వెళ్లి చూడగా నితిన్ ఆత్మహత్య చేసుకొని ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తండ్రి ఫిర్యాదు కాపీలో ప్రేమ వ్యవహారం ఉన్నట్లు తెలిపారు నితిన్ ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమా.. ఆర్థిక ఇబ్బందుల అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోడ్‌ఫ్యూజన్‌లో సెయింట్ మార్టిన్ విజయం

హ్యాకథాన్ లో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, గ్రూప్ డైరెక్టర్ డా. సంతోష్‌కుమార్ పాత్ర

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21: దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి మూడో సంవత్సరం విద్యార్థులు కోడ్ ఫ్యూజన్‌లో ఘన విజయం సాధించారు. ఈ నెల 18, 19, 20 తేదీలలో లయోలా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోడ్ ఫ్యూజన్ హ్యాకథాన్‌లో పాల్గొని రన్నరప్‌గా నిలిచి రెండోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. వివిధ కళాశాలల నుంచి 57 జట్లపై విజయం సాధించి, వారి అసాధారణ నైపుణ్యాలు, సామర్థ్యాలను ప్రదర్శించారు. మూడు దశల్లో పోటీలు నిర్వహించగా సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అన్ని రౌండ్లలో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. అత్యుత్తమ ప్రదర్శన వారిని రెండోస్థానంలో గెలుచుకునేలా చేసింది. ప్రిన్సిపాల్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ పి.సంతోష్‌కుమార్ పాత్ర విద్యార్థులను, వారి అద్భుతమైన విజయాన్ని అభినందించి అంకితభావం, కృషిని ప్రశంసించారు.చైర్మన్ ఎం.లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్ యాదవ్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

ఎంబీఏ వన్ టైం పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంబీఏ వన్ టైం పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

బీఈడీ, ఎంఈడీ వన్ టైం చాన్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని బీఈడీ, ఎంఈడీ కోర్సుల వన్ టైం పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ (ఇయర్ వైజ్), బీఈడీ (సెమిస్టర్ వైజ్), ఎంఈడీ (సెమిస్టర్ వైజ్) వన్ టైం చాన్స్ పరీక్షలను వచ్చే నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూడాలన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: వివిధ సైకాలజీ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫిల్ ఇన్ క్లినికల్ సైకాలజీ, ఎంఫిల్ ఇన్ రిహబిలిటేషన్ సైకాలజీ కోర్సుల మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ రెగ్యులర్, పీఎస్వై క్లినికల్ సైకాలజీ మొదటి సంవత్సరం రెగ్యులర్, ప్రొఫెషనల్ డిప్లమా ఇన్ క్లినికల్ సైకాలజీ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 7వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 12వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. inలో చూసుకోవాలని సూచించారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు (కేజీ – రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండ 45, పచ్చిమిర్చి 28, బజ్జి మిర్చి 18, కాకర 35, బీర 35, క్యాబేజీ10, ఫ్రెంచ్ బీన్స్ 35, క్యారెట్ 17, కాలీఫ్లవర్ 18, దొండ 40, చిక్కుడు 40, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 18, క్యాప్సికం 35, ఆలుగడ్డ 20, కీరా 18, దోసకాయ 28, సోరకాయ 20, పొట్లకాయ (1) 20, కంద గడ్డ 60, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 35, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 40 నుంచి 50, ముసగ కాయ(1) 8 నుంచి 10, పచ్చి బఠానీ 32, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 180, అల్లం 80, వెల్లుల్లి 160, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

అన్నిరంగాల్లో రాణించాలి

జగద్గిరిగుట్ట ఫిబ్రవరి 21 : విద్యార్థులు చదువుతోపాటు అన్ని అంశాల్లో రాణిస్తే భవిష్యత్ బాగుంటుందని ఉపాధ్యాయులు సూచించారు. జగద్గిరిగుట్ట సాయి విద్యానికేతన్‌లో శుక్రవారం విద్యార్థులకు వంటల పోటీలు నిర్వహించారు కార్యక్రమంలో కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు, ప్రిన్సిపాల్ శోభారాణి, ట్రస్మా ప్రతినిధులు పాల్గొన్నారు

ఉర్దూ స్కూల్ ప్రారంభం

అల్లాపూర్, ఫిబ్రవరి21: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్ లో శుక్రవారం కార్పొరేటర్ సబీహా బేగం నూతనంగా ముస్లిం బాలికల కోసం ఏర్పాటు చేసిన దార్ ఉల్ అమ్మ ఇస్లామిక్ పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ రఫీక్, జాహేద్ షరీఫ్ బాబా, సయ్యద్ నసీర్, మహమ్మద్ నూర్ ఖాన్, జ్ఞానేశ్వర్, అబ్దుల్ హమీద్, అబ్దుల్ సలీం, మల్లికార్జున్, మోయిజ్, ఖదీర్, క్రిష్ణ, ముత్యాల దుర్గ, నజ్మా, షమ పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

దుండిగల్, ఫిబ్రవరి 21: వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, క్రమం తప్పకుండా పన్నులు చెల్లించాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ఉన్నారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వసూలు ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన తమతో ప్రాంతాల్లో బిల్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు నూరు శాతం ఆస్తి పన్నును వసూలు చేయాలన్నారు. అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్ పూర్తి చేయాలని సూచించారు. కొందరు మొండి బకాయిలదారులతో మాట్లాడిన ఆయన ఆస్తిపన్ను చెల్లించని పక్షంలో జరిగే పరిణామాలను వివరించారు. కార్యక్రమంలో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

పన్ను వసూలు ప్రక్రియను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరనాయక్

ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం

మల్లాపూర్ : చర్లపల్లి డివిజన్ సోనియా గాంధీనగర్ కాలనీ ఫేజ్-3 నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సన్మానించారు. సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, సహాయ సహకారాలు అందిస్తానని నూతన కార్యవర్గ సభ్యులకు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్ గౌడ్, నూతన అధ్యక్షుడు, ఎం.కనకయ్య, కార్యదర్శి ఎం.చంద్రం, కోశాధికారి సీహెచ్.వెంకటేశ్, ఉపాధ్యక్షుడు ఎ.సంతోష్, సంయుక్త కార్యదర్శి వి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలి ఎండీని కలిసిన ఎమ్మెల్యే

జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన డ్రైనేజీ వ్యవస్థ, వాటర్‌వర్క్స్, అభివృద్ధి పనులకు నిధుల మంజూరుపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎండీ వివరించినట్లు తెలిపారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ బీఆర్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, ఖైరీ నవీన్‌గౌడ్, నేమూరీ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. – రామంతాపూర్

అల్లాపూర్, ఫిబ్రవరి 21: అల్లాపూర్ డివిజన్ పరిధి రామారావునగర్ లోని వినాయక, శివపార్వతి, ప్రసన్నాంజనేయ ఆలయం 14వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొని పూజలు చేశారు. నూతనంగా అమర్చిన 10 సీసీ కెమెరాలను ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు నాగుల సత్యం, నరసింహ, రామకృష్ణ యాదవ్, సుభాష్ రెడ్డి, యాదగిరి, బాలయ్య, సాంబ శివ, శివయ్య, కిష్టయ్య, గిరి పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్ట్ రూ.27,720 స్వాధీనం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 21 : :గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్ చేసి నగదును స్వాధీనం చేస్తున్నారు. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో కొందరు వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా దాడుల